## క్లుప్తంగా

### ట్రస్ట్ బోర్డులో కమిటీకి అవకాశం కల్పించాలి



**కాశిబుగ్గ:** వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర, రంగనాథ స్వామి దేవాలయాల ట్రస్ట్ బోర్డు కమిటీలో కాశీ విశ్వేశ్వర, రంగనాథ స్వామి దేవాలయాల పరిరక్షణ కమిటీకి అవకాశం కల్పించాలని సభ్యులు కోరారు. ఈ మేరకు దేవాలయాల చరిత్రతో కూడిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, కొణతం కృష్ణ, ఆకెన వెంకటేశ్వర్లు, గోసికొండ సుధాకర్, మాటేటి అశోక్, విరాట్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం ఎన్నిక


జ్ఞానేశ్వర్


ప్రభాకర్

**హసన్‌పర్తి:** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హసన్‌పర్తికి చెందిన కె.జ్ఞానేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన మాజీ వార్డు సభ్యుడు పోతరాజు ప్రభాకర్ నియమితులయ్యారు. ఈమేరకు ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ గురువారం ప్రకటించారు.

### సీఐగా బాధ్యతల స్వీకరణ



**వరంగల్:** వరంగల్ ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంఏ.షుకూర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన మచ్చ శివకుమార్‌ను సీసీబీకి బదిలీ చేస్తూ ఆయన స్థానంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న షుకూర్‌ను సీపీ అంబర్ కిషోర్‌ఝా నియమించారు.

### కళాకారులకు ప్రశంస



**వరంగల్ చౌరస్తా:** మేలుకొలుపు చైతన్య కళాకారుల బృందం ఆధ్వర్యంలో భద్రకాళి దేవస్థానంలో అమ్మవారి భక్తి, చైతన్య, అన్నమాచార్య గీతాలను గురువారం ఆలపించారు. ఈ సందర్భంగా గీతాలు ఎంతగానో భక్తులను అలరించడంపై కళాకారులకు ఆలయ పండితుడు శేషుభారతి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ బెస్ట్ సింగర్ అవార్డు గ్రహీత వల్లందాస్ ఎల్లయ్య, కళా వెంకట్, మల్లేశం, రాజు, టీవీ రమేష్ వనిత, మాధవి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### బందోబస్తు ఏర్పాటు చేయండి



**హసన్‌పర్తి:** విజయదశమిను పురస్కరించుకుని ఎర్రగట్టు గుట్ట వద్ద శనివారం నిర్వహించనున్న రావణవధకు బందోబస్తు ఏర్పాటు చేయాలని యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు కేయూసీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రవికుమార్‌ను గురువారం కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎర్రగట్టు గుట్ట యూత్ అసోసియేషన్ సభ్యులు నంది శ్రీనివాస్, మూల దేవేందర్, పాపిశెటి దిలీప్, రాజశేఖర్, శీలం రాహుల్, నిహార్, ప్రణీత్, సన్నీర తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ రంజిత్ రావు



**హన్మకొండ:** బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు కలిశారు. తన పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్‌ను రంజిత్‌రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అలాగే, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

### చంటిబిడ్డను నిద్రపుచ్చిన కానిస్టేబుల్



**ఖిలా వరంగల్:** చంకన చంటి పిల్లోడు, చేతిలో బతుకమ్మతో ఓ మహిళా గురువారం సాయంత్రం మెట్టు దర్వాజ అగర్త చెరువు వద్దకు చేరింది. చంకనబాబు ఉండడంతో బతుకమ్మ సంబురాలకు దూరంగా ఉంది. ఇది గమనించిన బందోబస్తు డ్యూటీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ రాధిక.. ఆ చంటి బిడ్డను ఎత్తుకుని నిద్రపుచ్చింది. దాంతో చంటిపిల్ల తల్లి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంది.

# బతుకమ్మ సంబురాలు

మడికొండ మెట్టుగుట్ట వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



శివనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో..



కాశిబుగ్గ: కనకదుర్గామాత దేవాలయంలో బతుకమ్మలతో మహిళలు









తొమ్మిది రోజుల పాటు నగర వ్యాప్తంగా మహిళలు, యువతులు, చిన్నారులు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మల చుట్టూ ఆటలు ఆడి పాడారు. గురువారం సద్దుల వేడుకలను నిర్వహించి అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ గోకుల్‌నగర్ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కాశిబుగ్గ: 35వ డివిజన్ శివనగర్‌లో..



నగరంలోని వడ్డేపల్లిలో బతుకమ్మలతో మహిళలు



49వ డివిజన్ కాజీపేట దర్గా బంధం చెరువు వద్ద..



హసన్‌పర్తి: బతుకమ్మ వేడుకల్లో ఏకశిల పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు



బతుకమ్మలతో మహిళలు









బతుకమ్మతో మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీపద్మ, కార్పొరేటర్ వసంత, బీఆర్‌ఎస్ నేత హరి రమాదేవి, తదితరులు





హసన్‌పర్తి: బతుకమ్మలతో మహిళలు



లేబర్ కాలనీలో బహుమతుల ప్రదానం



దర్గా కాజీపేటలో..





హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు





న్యూశాయంపేటలో బతుకమ్మలతో మహిళలు



ఖిలా వరంగల్: మెట్టు దర్వాజ వద్ద బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తున్న మహిళలు

## రావణవధకు ఏర్పాట్లు పూర్తి

**ఖిలా వరంగల్:** వరంగల్ రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 12న సాయంత్రం నిర్వహించనున్న రావణవధకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. ఈమేరకు వరంగల్ రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన ఆహ్వాన ప్రతికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 ఫీట్ల రావణ ప్రతిమను ఏర్పాటు చేశామని, మిరుమిట్లు గొలిపే బాణసంచాలతో పాటు సాంస్కృతిక, ఆర్కెస్ట్రా ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.



దసరా వేడుకల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, రామకృష్ణ ప్రసాద్, మండల లక్ష్మయ్య, మనోహర్, భిక్షపతి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**ఖిలా వరంగల్:** అనాథ వృద్ధులను ప్రతిఒక్కరూ అక్కున చేర్చుకోవాలని సామాజిక వేత్త కొండ్రెడ్డి నవీన్‌రెడ్డి సూచించారు. వరంగల్ గవిచర్ల రోడ్డులోని ఎలగందుల అమృత వృద్ధాశ్రమంలో కొండ్రెడ్డి నవీన్, మాధురి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ధర్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, కన్నయ్య, కర్ణాకర్, రాంబాబు, నవీన్, రాంచందర్, పర్మేష్, శ్రీనివాస్, వృద్ధాశ్రమ నిర్వాహకుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి



మేయర్ సుధారాణికి వినతిపత్రం ఇస్తున్న దసరా ఉత్సవ సమితి సభ్యులు

**కాశిబుగ్గ:** కాశిబుగ్గ చిన్నవడ్డేపలి చెరువు ప్రాంతంలో జరగనున్న ఉత్సవాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈమేరకు నగర మేయర్ గుండు సుధారాణిని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38ఏళ్ల నుంచి కాశిబుగ్గలో రావణవధ, దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు దూపం సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బయ్యా స్వామి, ఓని భాస్కర్, గోరంటల మనోహర్, గోరంట్ల రాజు, మార్త ఆంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### పారిశ్రామిక వేత్త రతన్‌టాటాకు నివాళి

**కేయూ క్యాంపస్:** అనారోగ్యంతో కన్నుమూసిన దేశంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్‌టాటాకు పలువురు నివాళి అర్పించారు. కాకతీయ యూనివర్సిటీలోని హాస్టళ్ల డైరెక్టర్ కార్యాలయంలో రతన్‌టాటా చిత్రపటానికి కేయూ ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పి.రాజ్‌కుమార్ గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ ద్వారా వచ్చిన ఆదాయంలో 65శాతం వరకు వాటాను దాతృత్వ సేవలకు వినియోగించిన గొప్ప పారిశ్రామిక వేత్త రతన్‌టాటా అనికొనియాడారు.

### ప్రీతంకు అంతర్జాతీయ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు

**హన్మకొండ అర్బన్:** నగరంలోని ఆకుల నరేష్ – సహజ దంపతుల కుమారుడు ఆకుల ప్రీతంకు ఆస్ట్రేలియాలోని విక్టోరియా ప్రభుత్వం 2024వ సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ విద్యార్థి గ్రాడ్యుయేట్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డును అందించింది. పదో తరగతి వరకు నగరంలోని తేజస్వి స్కూల్‌లో చదువుతున్న ప్రీతం.. అనంతరం హైదరాబాద్‌లో ఇంటర్ పూర్తిచేసి ఆస్ట్రేలియాలోని రాయల్ మెల్‌బోర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్‌ఎంఐటీ) విశ్వ విద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో గ్రాడ్యుయేట్ చేస్తున్నాడు.

### బతుకమ్మ ఏర్పాట్లలో విఫలం

**వరంగల్:** వరంగల్ చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద బతుకమ్మ స్థలం వద్ద తగిన ఏర్పాట్లు చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కాశిబుగ్గ శివాలయం నుంచి చిన్నవడ్డేపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాయకులు కూడా వసతులు కల్పించడంలో విఫలయ్యారని మహిళలు ఆరోపించారు.

### సమగ్ర కులగణన వెంటనే చేపట్టాలి

**దేశాయిపేట:** రాష్ట్రంలో సమగ్ర కులగణన యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కేవలం బీసీల కులగణన చేస్తేనే సరిపోదని సమస్త కులాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యాపరమైన అంశాలతో కూడిన సమస్త కులాల జనగణన జరగాలని పేర్కొన్నారు. అప్పుడు మాత్రమే ఆయా కులాల జనాభా ప్రాతిపదికన వారి అభివృద్ధి, సంక్షేమానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకునే వీలుంటుందని ఆయన తెలిపారు.

### కాశిబుగ్గ ఉత్సవ కమిటీలో సమసిన వివాదం

**వరంగల్:** వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీలో నాలుగు రోజులుగా కొనసాగిన వివాదం సమసిపోయింది. ఈ ఉత్సవ కమిటీని 1986లో ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆ 'నలుగురి' కనుసన్నల్లోని కమిటీ కొనసాగుతోంది. ఉత్సవాల్లో చురుకుగా పాల్గొంటున్న యువతరం గత కొన్నేళ్లుగా నూతన కమిటీ ఏర్పాటు చేయాలని పలుమార్లు డిమాండ్ చేసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉత్సవాల అనంతరం కొత్త కమిటీని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రస్తుత ఉత్సవ కమిటీ బాధ్యులు హామీ ఇచ్చారు.

### కాళికామాత అవతారంలో పద్మాక్షిదేవి

**హన్మకొండ అర్బన్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మాక్షి కాలనీలోని హనుమద్గిరి పద్మాక్షిదేవి ఆయంలో 8వ రోజు గురువారం కాళికామాతగా పద్మాక్షిదేవి భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ అర్చకులు నాగిళ్ల షణ్ముకపద్మనాభ అవధాని, నాగిళ్ల శంకర్‌శర్మ తెలిపారు. విజయయాత్రలో భాగంగా పద్మాక్షిదేవిని గోవిందానంద సరస్వతి స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కెప్టెన్ లక్ష్మీకాంతరావు – సరోజన దంపతులు పద్మాక్షిదేవిని దర్శించుకున్నారు.

### శ్వేతాడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ సారయ్య

**కాజీపేట:** కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రాన్ని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ ఆలయ సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఆవరణలోని 29 దేవతామూర్తులను సారయ్య దర్శించుకున్నారు. సారయ్యకు అమ్మవారి చిత్రపటం అందజేసి అర్చకులు ఆశీర్వచనం చేశారు.